మండలాభివృద్ధిపై నివేదికలు ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రాజారాం

ఆత్మకూరు(ఎం),జూన్19 : మండలం సమగ్ర అభివృద్ధిపై గ్రామ స్థాయి అధికారులు నివేదికను అందివ్వాలని మండల ప్రత్యేకాధికారి రాజారాం అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల, గ్రామస్థాయి అన్నిశాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 2023–2024 సంవత్సరంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ద్వారా ప్రతి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు పచ్చదనం పరిశుభ్రతపై పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని అందివ్వాలన్నారు. గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక ఇబ్బందిలేకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నిశాఖల అధికారులు సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈసమావేశంలో తహశీల్దార్ లావణ్య, ఎంపీడీవో రాములునాయక్, ఎంఈవో మహదేవరెడ్డి, ఎంపీవో పద్మావతి, సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు త్వరగా పూర్తి చేయాలి

మండల అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ శోభారాణి

బొమ్మలరామారం, జూన్19 : ఉపాధి హామీ కూలీలకు పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని జడ్పీ సీఈఓ ఎన్.శోభారాణి అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మరియు ఉపాధి హామీ పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం ఆమె మాట్లాడుతు వర్షాకాలం లో నర్సరీల ద్వారా మొక్కలు పంపిణి చేసి ,ఉపాధి కూలీలతో నాటించి వారికి పని కల్పించాలని అన్నారు.బొమ్మలరామారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇంకుడు గుంతకు మార్కింగ్ చేశారు.హాజీపూర్ గ్రామంలోని నర్సరీని పరిశీలించి నిర్వహకులకు తగు సూచనలు సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాజా త్రివిక్రమ్ రావు,పర్యవేక్షకులు జ్ఞానప్రకాష్‌రెడ్డి,ఇజీ పుష్పలత,ఈజీఎస్ సిబ్బంది. పంచాతయతీ కార్యదర్శి హనుమాండ్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయినుంచి మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎపీఎం కిరణ్

ఆత్మకూరు(ఎం),జూన్19 : నూతనంగా ఎన్నికైన గ్రామ మహిళా కమిటీ బాధ్యులు గ్రామస్థాయి నుంచి మహిళ సంఘాలను బలోపేతం చేయాలని ఏపీఎం కిరణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రచ్చ పల్లవి మాట్లాడుతూ, బ్యాంక్ రుణాలు పొందిన మహిళా సంఘం సభ్యులందరూ ఆర్థికంగా ఎదగాలని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి నూతన రుణాలు పొందడంతో పాటు సంఘం సభ్యులందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు.

PM SHRI KENDRIYA VIDYALAYA, BHONGIR
MINISTRY OF EDUCATION, GOVT. OF INDIA NEAR DISTRICT FOREST OFFICE, NII-163, S.N.-26, BHONGIR-508286 (T.S.) KV Code-2373, Region Code-11, CBSE Affiliation No.- 3600031
EMail:kybhongir@gmail.com, Ph: 08685-295500, Website: www.bhongir.kvs.ac.in

Walk-In Interview Notification - 2025

A panel is to be prepared for the selection of **purely temporary/part-time contractual teachers** for the academic session 2025–26. Eligible and interested candidates may **download the application form** from the school website https://bhongir.kvs.ac.in. They are required to **report at the school premises** with the duly filled application form, **original documents, self-attested photocopies**, a **recent passport-size photograph**, and a valid **ID proof** as per the schedule given below:

S.No.	Designation	Walk-In Interview
1	PGT – Hindi, Chemistry, Biology	21.06.2025 from 10.00am
2	TGT – Social Science, Sanskrit	
3	Counselor, Special Educator	

1. Eligibility criteria and detailed information, please visit the Announcements section on the website of PM SHRI Kendriya Vidyalaya Bhongir:
2. No TA/DA will be paid to candidates appearing for the interview.

Principal

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

నెరవేరని పేదల సొంతింటి కల!

★ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు
★ కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి (ఫైల్ ఫోటో)

భూదాన్‌పోచంపల్లి, జూన్ 19 : పేద మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేరడం లేదు. సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ సమస్యలతో జీవనం సాగిస్తున్న పేదలకు సమస్యలు తప్పడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన డబుల్ బెడ్ రూముల ఇండ్ల పథకంకింద ఇండ్ల నిర్మాణం పూర్తిచేసినా లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం, చేసినవారికి హక్కు పత్రాలు అందకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. నిరుపయోగంగా మారిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. కళ్ళ ఎదుట ఇల్లు కనిపిస్తున్నా వాటిని అర్హులైన వారికి కేటాయించకపోవడంతో ఆగంతకులు కిటికీ అద్దాలు, దర్వాజలు, పైపులు, ధ్వంసం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆగంతకులు చోరీలకు పాల్పడుతున్నారు. మైనర్ రిపేరింగులు చేసి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్‌లు అందజేయాల్సి ఉంది. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బసవ లింగేశ్వరకాలనీలో 120, జిబ్లక్‌పల్లిలో 36 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు. ఇళ్లు నిర్మించి లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో నిర్మించిన ఇండ్ల కిటికీల అద్దాలు ధ్వంసం, దర్వాజలు, పైపులు ధ్వంసం చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు. ఇండ్ల నిర్మాణాలు ఆగిపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మైనర్ రిపేరింగ్ పనులు, మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులకు అందజేయాలి. సొంతింటి కల నెరవేరకపోవడంతో అనేకమంది లబ్ధిదారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సదాశయంతో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలి

మాట్లాడుతున్న వీ లీడ్ ప్రొగ్రాం కో ఆర్డినేటర్ అంబేద్కర్

యాదగిరిగుట్ట, జూన్19 : గ్రామ స్థాయి నుంచి మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వీ లీడ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అంబేద్కర్ అన్నారు. గురువారం మండలంలోని వంగపల్లి గ్రామంలో బోస్కో సేవా కేందం, యాత్ర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జెండర్ సమానత్వం, మహిళా నాయకత్వం–సాధికారితపై మహిళా నాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళలు, విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థికంగా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా నాయకత్వాన్ని అన్ని స్థాయిల్లో పూర్తి స్వేచ్ఛనిచ్చి బలోపేతం చేయాలని అన్నారు. ఇందుకోసం బోస్కో సేవా కేంద్రం, వీ లీడ్ ప్రొగాంద్వారా మహిళా సాధికారితకు శిక్షణలు, అవగాహన సమావేశాలు యాత్ర సంస్థ ద్వారా నిర్వహించనున్నామన్నారు. రెండో విడత శిక్షణ వచ్చే నెలలో నిర్వహిస్తామని, మహిళలతో పాటు యువత, పురుషులకు కూడా వివిధ చట్టాలు, పథకాలపై శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమానికి యాత్ర సంస్థ డైరక్టర్ సుర్పంగ శివలింగం అధ్యక్షత వహించగా వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్

మోత్కూరు, జూన్ 19: జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియోషన్ నూతన ఉపాధ్యక్షుడుగా మున్సిపాలిటీకి చెందిన బుక్క చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన నూతన కార్యర్గవర్గం నిర్వహించారు. జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా పట్టణానికి చెందిన బత్తుల అవిలయ్య, మేడబోయిన యాదగిరిలను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా మోత్కూరు గ్రామీణ వైద్యుల సంఘం వారిని అభినందించారు.

కళ్యాణలక్ష్మి పేదింటి మహిళ లకు వరం

తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

అడ్డగూడూరులో లబ్ధిదారులకు చెక్కులను పంపీణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, జూన్ 19 : కళ్యాణలక్ష్మి పేదింటి మహిళలకు గొప్ప వరమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం 92 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపీణి చేసి మాట్లాడారు. రైతుల సంక్షేమంకోసం ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. సన్న వడ్లకు బోనస్ రూ.500 వస్తుందని అన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. బునాదిగాని కాల్వకు రూ.247 కోట్లు మంజూరయ్యాయని, పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు పని చేయాలని అన్నారు. మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయానికి స్థల పరిశీలన చేశారు. అంతకు ముందు ప్రభుత్వ దవాఖాన రికార్డులను పరిశిలించి ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. రోగులకు మంచి వైద్యం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడివో శంకరయ్య, తహశీల్దార్ శేషగిరి రావు, మోత్కూరు మార్కెట్ కమిటి చైర్మన్ నూనెముంతల విమల, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో వైస్‌చైర్మన్ చేడే చంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమన్న, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, నాయకులు ఇటికాల చిరంజివి, బాలెంల సైదులు, బైరెడ్డి సందీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మండల సభలను జయప్రదం చేయండి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 19 : ఈనెల 28న భూదాన్‌పోచంపల్లిలో నిర్వహించే సీపీఐ 11వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గోడల భూషణ్, మండల సహాయ కార్యదర్శి ముసునూరి రాములు కోరారు. గురువారం వారు మాట్లాడుతూ ఈనెల 28న ఉదయం 9 గంటలకు టూరిజం పార్కు నుండి టై అండ్ డై అసోసియేషన్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ, 10 గంటలకు జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు జరుగుతాయని, కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మండలంలోని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ నిబద్ధతతో తమతో మరి కొందరిని మహా సభలకు తీసుకురావాలని కోరారు.

రెవెన్యూ సదస్సులతో భూసమస్యలకు పరిష్కారం

కలెక్టర్ హనుమంతరావు

భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 19 : భూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం మండలంలోని చీమలకొండూరు గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకుని, ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సదస్సులో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. భూ భారతి చట్టంలో రైతుల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్, అధికారులు, పరిసర ప్రాంతాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా భానుమతి

భానుమతికి నియామక పత్రం అందజేస్తున్న గుంటుక రూప

భూదాన్‌పోచంపల్లి, జూన్ 19: తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం భూదాన్ పోచంపల్లి పట్టణ అధ్యక్షురాలిగా భోగ భానుమతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు గుంటుక రూప నియామాక పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని పద్మశాలి మహాజన సంఘ భవనంలో మహిళా విభాగం సర్వసభ్య సమావేశం నిర్వహించి పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా గుర్రం హేమలత, ప్రధాన కార్యదర్శిగా భారత కల్పన, కార్యవర్గ సభ్యులుగా అప్పం చందన, గుండు రాజేశ్వరి, నీలమ్మ, వేముల భ్రమరాంబ, గోలి యాదమ్మలు ఎన్నికయ్యారు. మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులుగా మెరుగు శశికళ, కర్నాటి అంజమ్మలకు నియామక పత్రాన్ని అందజేశారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

భూదాన్‌పోచంపల్లి, జూన్ 19 : పట్టణ కేంద్రంలోని రాంనగర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. తల్లులకు ఈ ప్రోగ్రాం గురించి ఈసీసీ అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని, చిన్నారులకు ఆటపాటలతో ప్రీ స్కూల్ బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శివరాణి, సంతోష, చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.

రాంనగర్ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు

స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్‌లను సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం,జూన్19 : విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ రోజారాణి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలలో నిర్వహిస్తున్న మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ సెలక్షన్ కార్యక్రమాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు ఆడటం ద్వారా శారీరక, మానసిక వికాసం పెరుగుతుందని అన్నారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం లభిస్తుందని, దీని ద్వారా మంచి క్రీడాకారులకుగా గుర్తింపు లభిస్తుందని అన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

పరిశుభ్రతపై అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్

మోత్కూరు, జూన్ 19: పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్ కుమార్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో తడి పొడి చెత్త సేకరణపై జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. పట్టణ ప్రజలు తడి పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలన్నారు. పారిశుధ్య నివారణలో ప్రజలు తమ సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రవణ్, సానిటేషన్ సూపర్ వైజర్ వీరస్వామి పాల్గొన్నారు.

పోచంపల్లిని నూతన నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 19 : కొత్తగా ఏర్పడే నియోజక వర్గాల సెగ్మెంట్లలో భాగంగా యాదాద్రి జిల్లాలోని భూదాన్ పోచంపల్లిని నూతన నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు చింతకింది కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూదానోద్యమం చేనేతకు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బెస్ట్ విలేజ్ టూరిజం అవార్డు పొందిన గ్రామం భూదాన్‌పోచంపల్లి అని అన్నారు. ఎందరో మహనీయులు పుణ్యస్థలమైన పోచంపల్లి సందర్శించిన ఘనమైన చరిత్ర, రాష్ట్ర రాజధానికి అతి చేరువలో ఉండి పోచంపల్లి అభివృద్ధి చెందిందని అన్నారు. పోచంపల్లిని నూతన నియోజకవర్గంగా ఏర్పాటు చేసినట్లయితే ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కవితా లక్ష్మీనర్సింహారెడ్డి

మోత్కూరు, జూన్ 19: మున్సిపాలిటీ పరిధిలోని అన్నెపు వాడకు చెందిన అన్నెపు జ్యోతికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జి.కవితా లక్ష్మీనర్సింహ్మారెడ్డి అంద చేశారు. గురువారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారు జ్యోతికి రూ.46వేల చెక్కును అంద చేశారు.ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

పాఠశాలకు కంప్యూటర్‌ను బహూకరిస్తున్న చంద్రారెడ్డి

రాజాపేట, జూన్ 19 : ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సహకారం అందించడం అభినందనీయమని ఎఈవో చందా రమేష్ అన్నారు. గురువారం మండలంలోని పాముకుంట ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన జెన్నెపల్లి చంద్రారెడ్డి కంప్యూటర్ బహూకరించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, మాజీ ఎంపీటీసీ ఎడ్ల నరేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంజనేయులు, కాకల్ల నవీన్, అశోక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్హులైన వితంతులు ఆర్థికసాయానికి దరఖాస్తు చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం),జూన్19 : తెల్లరేషన్‌కార్డు 18నుంచి 58 వయస్సు కలిగిన వితంతువుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఫ్యామిలీ బెన్‌ఫిట్ స్కీమ్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని తహశీల్దార్ అన్నారు. గురువారం మాట్లాడుతూ, ఈ పథకం కింద వితంతువులకు రూ.20వేలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

దశదిన కర్మలో పాల్గొన్న మాజీ స్పీకర్

బత్తిని వజ్రమ్మ దశదినకర్మలో పాల్గొని నివాళులర్పిస్తున్న మాజీ స్పీకర్ మధుసూధనాచారి

భువనగిరికలెక్టరేట్, జూన్ 19 : అకస్మాత్తుగా మృతిచెందిన పట్టణ పరిధిలోని రాయగిరి గ్రామానికి చెందిన బత్తిని వజ్రమ్మ దశదిన ఖర్మ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ మదు సూధనాచారి గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఓదార్చారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు బత్తిని మహేందర్‌గౌడ్, బత్తిని జితేందర్‌గౌడ్, బత్తిని సంపత్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నీల ఓంప్రకాష్‌గౌడ్ తదితరులున్నారు.